

ధ్యాన్‌చంద్‌కు ఉత్తమ రైతు అవార్డు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని రామన్నపాలెనికి చెందిన అయితం ధ్యాన్ చంద్ మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును గురువారం అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎంపి రెడ్డి ఉత్తమ రైతు అవార్డును గుంటూరులోని ఆచార్య నాగార్జున వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కృష్ణ ఆడిటోరియంలో సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంభించినందుకు ధ్యాన్ చంద్ ఈ అవార్డు, రూ.25 వేలు నగదు, జ్ఞాపిక, ధ్రువపత్రం అందించారు. పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు ధ్యాన్ చందను అభినందించారు.



అవార్డు అందుకుంటున్న ధ్యాన్ చంద్

కాగితాల్లోనే పరిశ్రమలు..!

పరిశ్రమల ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం కసరత్తు
2024-25లో అనుమతులు తీసుకున్న కొత్త యూనిట్లు 105
రూ. 555.94 కోట్లు పెట్టుబడులు, 2045 మందికి ఉద్యోగాలంటూ లెక్క
ఫుడ్ ఆగ్రో, రబ్బర్, పేపర్ వంటి వ్యవసాయాధారిత పరిశ్రమలే
ఆ పరిశ్రమలన్నీ ఎప్పటికి కార్యరూపం దాల్చేనో స్పష్టత కరువు



ఏడాదిలో కూటమి అడుగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించింది. భూములు అందుబాటులో లేకపోవడంతో జిల్లాలో వ్యవసాయాధారిత చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. గడిచిన ఏడాది కాలంలో దీనిపై ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఇప్పటికీ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో అడుగులు పడలేదని చెప్పొచ్చు. అధికారుల లెక్కల ప్రకారం 2024-25 కాలంలో ఏలూరు జిల్లాలో రూ.555.93 కోట్లు పెట్టుబడులు వచ్చాయని, కొత్తగా 105 యూనిట్లు రానున్నాయని, 2045 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని చెబుతున్నారు. ప్రతిపాదనలు వచ్చిన వాటిలో ఫుడ్, ఆగ్రో, మెరైన్ ప్రొడెక్ట్, గ్లాసెస్, సిరామిక్, రబ్బర్, పేపర్ వంటి యూనిట్లు ఉన్నాయి. వచ్చిన యూనిట్లు అన్నీ ప్రస్తుతం అనుమతుల దశలోనే ఉన్నాయి. పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి పొల్యూషన్, విద్యుత్ ఇతర అనుమతులను మంజూరు చేస్తున్నారు. అనుమతులు పొందుతున్న యూనిట్లన్నీ నిర్మాణం జరిగి కార్యరూపం దాల్చేందుకు సమయం పడుతుందని చెప్పుకొస్తున్నారు. దీంతో ఏడాది పాలనలో అభివృద్ధి జరిగిందా అనేది చెప్పలేని పరిస్థితి నెలకొంది. పరిశ్రమలు ఏర్పాటు జరిగి, ఉత్పత్తి ప్రారంభమైనప్పుడే ఉద్యోగావకాశాలు వస్తాయి. ప్రజలకు ఉపాధి దొరికితేనే అభివృద్ధి జరిగినట్లుగా పరిగణించాల్సి ఉంటుంది. పరిశ్రమల ఏర్పాటు ప్రస్తుతం కాగితాలకే పరిమితమైనట్లుగా భావించొచ్చు.

ఉన్న పరిశ్రమలను మూతవేసి.. కొత్త పరిశ్రమలపై ఆరాటం

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 70 శాతానికిపైగా జనాభా వ్యవసాయమే జీవనాధరంగా జీవనం సాగిస్తున్నారు. గతంలోనే జిల్లాలో వ్యవసాయాధారిత చిన్నతరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు జరిగింది. వేలాది మంది కార్మికులు ఉపాధి పొందేవారు. ఏలూరు, తణుకు, భీమడోలు, చాగల్లు, భీమవరం ఇలా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. తణుకు, చాగల్లు, భీమడోలు వంటి చోట్ల భారీ సుగర్ ఫ్యాక్టరీలు ఉండేవి. వేలాది మంది పని చేసేవారు. ఆ పరిశ్రమలన్నీ మూతపడి ఎన్నో కుటుంబాలకు ఉపాధి లేకుండాపోయింది. వేంద్ర పేపర్ మిల్లు సైతం అదేదారిలో మూతపడి కార్మికులు రోడ్డున పడ్డారు. ఏలూరులో జ్యుట్‌మిల్లు మూతపడి వేలాది మంది కార్మికులు రోడ్డున పడిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో వరిసాగు ఎక్కువగా ఉండటంతో జిల్లా నలుమూలల పెద్దఎత్తున రైసుమిల్లులు ఉండేవి. ఇప్పుడు చాలావరకూ మూతపడిన పరిస్థితి ఉంది. ఉమ్మడి జిల్లాలో రైతులు వేలాది ఎకరాల్లో చెరకు పండించేవారు. దీంతో సుగర్ ఫ్యాక్టరీలు పెద్దఎత్తున ఏర్పాటయ్యాయి. ప్రభుత్వాలు చెరకు సాగును ప్రోత్సహించకపోవడంతో ఆయా పరిశ్రమలు మూతపడ్డాయి. వేంద్ర పేపర్ మిల్లు సైతం వ్యవసాయాధారిత పరిశ్రమగానే నడిచేది. భీమడోలులో సుద్ద ఎక్కువగా లభించడంతో పింగాణి వస్తువులు తయారయ్యే యూనిట్లు ఉండేవి. అవి ప్రస్తుతం లేకుండాపోయాయి. జిల్లాకు తలమానికంగా కొనసాగిన పరిశ్రమలను ప్రభుత్వాలు చిదిమేశాయి. ప్రస్తుతం స్పిన్నింగ్ మిల్లులు పరిస్థితి సైతం దారుణంగా మారింది. ఉన్న పరిశ్రమలను కాపాడకుండా.. కొత్త పరిశ్రమల కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుండటంపై ప్రజల్లో చర్చ సాగుతోంది. కొత్త పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు ఎప్పటికి మెరుగుపడతాయో వేచిచూడాలి.

ఉపాధ్యాయ బదిలీల్లో పాట్లు

కనీస వసతులు ఏర్పాటు చేయని విద్యాశాఖ
కుర్చునేందుకు కుర్చీలు కూడా లేని దుస్థితి
పడిగాపులతోనే సమయమంతా సరి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

బదిలీల ప్రక్రియలో ఉపాధ్యాయుల పాట్లు వర్ణనాతీతంగా మారాయి. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా మాన్యువల్ బదిలీలకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో బుధవారం నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. తొలిరోజు బుధవారం మున్సిపాలిటీల పరిధిలోని దాదాపు 600 మందికిపైగా ఉపాధ్యాయుల బదిలీలతోపాటు, మరో వంద మంది జిల్లా, మండల పరిషత్‌కు సంబంధించిన బదిలీల ప్రక్రియ నడిచింది. గురువారం దాదాపు వెయ్యి మంది ఉపాధ్యాయులకు సంబంధించిన షెడ్యూల్ ఇచ్చారు. ఈ క్రమంలో సైతం మరో వెయ్యి మంది వరకూ ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ జరుగుతుంది. దీంతో పెద్దఎత్తున ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ సమావేశ మందిరం వద్దకు చేరుకున్నారు. బదిలీల కౌన్సెలింగ్‌కు వచ్చే ఉపాధ్యాయులకు సంబంధించి కనీస ఏర్పాట్లు కూడా విద్యాశాఖ చేయలేదు. టెంట్ వేసి కూర్చునేందుకు కుర్చీలు సైతం ఏర్పాటు చేయలేదు. బదిలీల నేపథ్యంలో అనుమానాల నివృత్తి, సూచనలు చేసేందుకు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు చిన్నపాటి టెంట్‌లు వేశాయి. అంతే తప్ప విద్యాశాఖ మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో బదిలీల కౌన్సెలింగ్‌కు వచ్చిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ సమావేశ మందిరం బయట నేలపైనే కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడింది. జెడ్‌పి ఆవరణలో ఉన్న మోటార్ బైక్‌లపైన, గోడలపైన కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. గంటలు తరబడి వేచిచూసే ప్రక్రియ కొనసాగడంతో ఉపాధ్యాయుల్లో తీవ్ర అసహనం వ్యక్తమైంది. రాత్రిపూట సైతం బదిలీల ప్రక్రియ సాగింది. వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీల ప్రక్రియ నిర్వహించేటప్పుడు విద్యాశాఖ అధికారులు కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.



కుర్చోనేందుకు చోటులేక నేలమీద కూర్చున్న ఉపాధ్యాయులు

రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వీరవాసరం

సిపిఎం పోరాటం ఫలితంగా ఉత్తరపాలెం ప్రభుత్వ కాలనీలో రహదారి అభివృద్ధి పనులను ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్ గురువారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు సుమారు రూ.ఐదు లక్షలతో కాలనీ అంతర్గత రహదారులను అభివృద్ధి చేయనున్నారు. కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అనేకసార్లు సిపిఎం సీనియర్ నేత జుత్తిగ నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్థానికులు ఎంపిపి, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీకి వెళ్లేందుకు సరైన మార్గం లేనందున అనేక వ్యయప్రయాసలతో లబ్దిదారులు అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారు. కాలనీకి నేరుగా లారీలు, ట్రాక్టర్లు వెళ్లే మార్గం లేదు. దీంతో రహదారి అభివృద్ధి పనులు కష్టసాధ్యంగా మారాయి. వేసవిలో వరి చేలు పొడిగా మారడం వల్ల వాటి గుండా లారీలపై రహదారి మెటీరియల్ తీసుకెళ్లేందుకు ఆస్కారం ఏర్పడింది. దీంతో తక్షణమే పనులు ప్రారంభించేలా ఎంపిపి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి చంద్రశేఖర్, కోడి వీరన్న, కేతా సత్యనారాయణ, మారుతి, వేంద్ర నాగబాబు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తిని ఎంపిపి దుర్గాభవాని చంద్రశేఖర్ పరామర్శించారు.



ఉత్తరపాలెంలో ప్రభుత్వ కాలనీలో రహదారి పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని

సన్న బియ్యంతో రుచికరమైన భోజనం

జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తితో కలిసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. సన్న బియ్యంతో తయారు చేసిన వెజిటబుల్ ఫ్రైడ్‌రైస్, బంగాళాదుంప కుర్మా, బాయిల్డ్ ఎగ్‌ను విద్యార్థినులకు స్వయంగా వడ్డించారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అంజిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించడమే లక్ష్యమన్నారు. జెసి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 1,425 పాఠశాలలు, 75 వసతి గృహాల్లోని 82 వేల మంది విద్యార్థులకు ఫైన్ క్వాలిటీ రైస్‌తో మెనూ ప్రకారం భోజనాన్ని అందజేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎటువంటి ఫిర్యాదులు అందినా నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులను ఎంఎల్ఎ అంజిబాబు, ఎంఎల్‌సి గోపీమూర్తి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు సాయి ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మెరగాని నారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జెసి

దుర్గారావు మృతి తీరనిలోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

ప్రజాశక్తి - ఉండి

మాజీ యువజన, కార్మిక నేత గుండాబత్తుల కనకదుర్గారావు మృతి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. దుర్గారావు బుధవారం రాత్రి కన్నుమూశారు. గురువారం ఉండిలోని కనకదుర్గారావు ఇంటి వద్ద ఆయన మృతదేహానికి గోపాలన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గారావు యువజన సంఘంలో పని చేసేటప్పుడు యువజనోత్సవాలు, ఆటల పోటీలు నిర్వహించే వారని, యువతకు ఉపాధి కల్పించాలని సాగిన ఉద్యమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనే వారని గుర్తు చేశారు. కొంతకాలం సిపిఎం ఉండి శాఖ కార్యదర్శిగా పనిచేశారని, దుర్గారావు మృతి తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గారావు మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బురిడి వాసుదేవరావు, కమిటీ సభ్యులు ధనికొండ శ్రీనివాస్, మునుకోలు వైకుంఠరావు, కార్మిక నేత కడలి నాగేశ్వరరావు ఉన్నారు.



కనకదుర్గారావు (ఫైల్‌ఫోటో)

డిమాండ్లు పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి - పాలకొల్లు

ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గురువారం కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు. తమకు జీతాలు పెంచి సకాలంలో చెల్లించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విజయ సారధికి వినతిపత్రం సమర్పించారు.



ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిరసన

నరసాపురం: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు గురువారం జెఎసి ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. నల్లబ్యాడ్జీలు ధరించి పురపాలక కార్యాలయం బయట పనికి తగ్గ వేతనం, దీర్ఘకాలంగా పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పదేళ్ల దాటి పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం కూడా ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవి.కృష్ణరత్నం, సత్యనారాయణ, ఫణి, ఎం.సత్యనారాయణ, కె.శ్రీను, సుజాత పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సికి 31 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - భీమవరం

మెగా డిఎస్‌సి పరీక్ష గురువారం మూడు కేంద్రాల్లో జరిగింది. ఉదయం పూట 366 మందికిగాను 348 మంది హాజరయ్యారు. 18 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పూట 361 మందికిగాను 348 మంది హాజరవ్వగా 13 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 727 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 696 మంది హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారు. 95.74 శాతం హాజరు నమోదైంది. ఏ విధమైన మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డిఇఒ ఇవివిఎన్ఎస్ఎస్‌బిఎల్.నారాయణ తెలిపారు.

పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - పెనుగొండ

పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం సిహెచ్‌సి వద్ద, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, స్వచ్ఛత కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించకుండా కాంట్రాక్టర్ బకాయిలు పెట్టడం దారుణమన్నారు. తక్షణం కాంట్రాక్టర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిహెచ్‌సి సూపరింటెండెంట్ జె.విజయలక్ష్మికి, తహశీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ టి.రమకు వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు నాగేశ్వరరావు, ఎస్‌కె.పాదుషా, కార్మికులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద వినతి అందిస్తున్న నేతలు

ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి పాలన

ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ వేడుకలు



తణుకు :కేక్‌కట్ చేస్తున్న ఎంఎల్ఎ రాధాకృష్ణ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని, పేదల కన్నీరు తుడిచేలా కూటమి పాలన సాగిస్తామని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి ఎంఎల్ఎ మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏడాది పూర్తయ్యిందన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే సంకల్పానికి ప్రజలు అండగా నిలిచి చారిత్రాత్మక విజయాన్ని అందించారన్నారు. అనంతరం ఎంఎల్ఎ అంజిబాబును కూటమి నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరవాసరం:కూటమి ప్రభుత్వ పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం ఆ పార్టీ నాయకుల విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ చంద్రశేఖర్ కేక్‌కట్ చేశారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి నాయకులు యరకరాజు హరిబాబు, కె.నరసింహారావు, వర్ధినీడి వెంకటలక్ష్మీ, చింతా కనకయ్య పాల్గొన్నారు.

ఆకివీడు :కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం సాయంత్రం జరప తలపెట్టిన వార్షికోత్సవ కార్యక్రమాలను కూటమి నాయకులు వాయిదా వేశారు. గుజరాత్ అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి సానుభూతిగా కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు మోటిపల్లి ప్రసాద్ ప్రకటించారు. తిరిగి వార్షికోత్సవాల తేదీలు నిర్ణయిస్తామన్నారు. అయితే మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేశారు. అనంతరం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రముఖులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్ల :కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని మాజీ ఎంపిపి ఆరేటి వెంకట రత్న ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎంపిపి పెన్మెత్స శిరీషా విశ్వనాధరాజు, జెడ్‌పిటిసి సోమేశ్వరరావు, జివి నాగేశ్వరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు పి.వెంకట నాగేశ్వరరావు, డిసి ఛైర్మన్ ఫణిబాబు పాల్గొన్నారు.

తణుకు : వైసిపి హయాంలో వ్యవస్థలను నాశనం చేసిన జగన్ దోపిడీయే ధ్యేయంగా పని చేశారని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో ఎంఎల్ఎ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి మాట్లాడారు. రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచిన జగన్ రూ.11 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, కిట్లపై ఎలాంటి పార్టీ గుర్తులు, ఫొటోలు లేకుండా అందజేస్తున్నామన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాళ్ల : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపిపి ఆరేటి వెంకట రత్న ప్రసాద్

రేషన్ సరుకుల తూకంలో అవకతవకలు

ఎంపిపి వాసు ఆరోపణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

కొత్తగా ప్రారంభించిన రేషన్ దుకాణాల్లో సరుకుల తూకంలో అవకతవకలు జరుగుతున్నాయని ఎంపిపి కర్రి వెంకట నారాయణరెడ్డి (వాసు) అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఎంపిపి వాసు మాట్లాడుతూ తూకాల్లో అవకతవకల వల్ల వినియోగదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిపై తహశీల్దార్ వై.రవికుమార్ స్పందిస్తూ ఇక నుంచి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో 1,119మంది రైతులకు రావాల్సిన ధాన్యం సొమ్ము రూ.23 కోట్లు వచ్చే రెండు వారాల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని జెడ్‌పిటిసి కర్రి గౌరీసుభాషిణి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. సమావేశంలో వైస్ ఎంపిపి ఈది అనిత, ఎంపిడిఒ ఎంఎస్.ప్రభాకర్‌రావు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

29న జిల్లాకు షర్మిల

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 30న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భీమవరంలో జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరికుమార్ రాజు చెప్పారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 29వ తేదీ సాయంత్రం చించినాడ వద్ద ఆమెకు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు స్వాగతం పలుకుతారని చెప్పారు. త్వరలో పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీలను పూర్తిచేసి జమిలీ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేస్తామని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షులు యడ్ల శివాజీ, పాలకొల్లు సమన్వయకర్త కొరగింజల హరికిరణ్, పిసిసి సభ్యులు మహమ్మద్ జానీ, కె.అర్జున్‌రావు, భోనం వెంకటరావు పాల్గొన్నారు.

లక్ష్మి కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన మహిళా ఉద్యమ నేత తెన్నేటి లక్ష్మి మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో లక్ష్మి భర్త చించినాడ పోరాట నాయకులు తెన్నేటి సంపతరావు, వారి కుమారులు తెన్నేటి శివాజీ, తెన్నేటి స్టాలిన్ కుటుంబ సభ్యులను గురువారం పలువురు పరామర్శించారు. పరామర్శించిన వారిలో చించినాడ మాజీ సర్పంచి రుద్రరాజు సత్యనారాయణ రాజు, రుద్రరాజు పెదవర్మ, యుటిఎఫ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఇందుకూరి నరసింహరాజు, కాజ శ్రీరామ్ హోటల్ యజమాని రాము, సిపిఎం సీనియర్ నాయకులు చెల్లుబోయిన నరసింహమూర్తి (తాతయ్య) ఉన్నారు.

జాబ్‌మేళాలో 308 మంది విద్యార్థులు ఎంపిక

ఉండి: ఉండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో గురువారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 308 మంది విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా పారిశ్రామిక శిక్షణ కేంద్రం కన్వీనర్, కళాశాల ప్రిన్సిపల్ వేగేశ్న శ్రీనివాసరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 23 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొనగా, 308 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఐటిఐ చదివిన ప్రతి విద్యార్థికీ కచ్చితంగా ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

ఎంపిడిఒగా కృష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ

ఆచంట:ఆచంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బిఎస్ఎస్ఎస్.కృష్ణమోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా అల్లవరం ఎంపిడిఒగా పనిచేసి బదిలీపై ఆచంట ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎఒ పూర్ణబాబ్జి, సీనియర్ అసిస్టెంట్ నాగిరెడ్డి, మోహన్, ఇందిర, రాధ పాల్గొన్నారు.

తాగునీటి పనుల పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

పురపాలక సంఘం ఆధీనంలోని హెడ్ వాటర్ వర్క్స్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పరిశుభ్రమైన నీటిని అందించేందుకు తగు ఏర్పాట్ల కోసం మున్సిపల్ ఇంజినీర్లతో కలిసి పనులను పరిశీలించామన్నారు. అనంతరం ఆలమ్ నిల్వలను, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను తనిఖీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్ చంద్ర, అసిస్టెంట్ ఇంజినీర్ కిషోర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - మొగల్తూరు

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందడం దారుణమని మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పేరుపాలెం నార్త్ పంచాయతీ నెల్లిపల్లవపాలేనికి చెందిన తిరుమాని రామకృష్ణ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఉప్పుటేరులో మునిగి మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మత్స్యకార సంఘం నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ.పది లక్షలు అందించాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మూడు సెంట్ల ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎడ్ల చిట్టిబాబు, కుటుంబ సభ్యులు పొన్నమండ వెంకట నారాయణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రంగరాజు

ప్రజాశక్తి - ఉండి

ఉండి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా డాక్టర్ గాదిరాజు రంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రస్తుత క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి తెలిపారు. గురువారం ఉండి లయన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి సత్తి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ గాదిరాజు రంగరాజు జులై ఒకటో తేదీ నుంచి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా పెన్మెత్స రంగ ప్రసాద్ రాజు, కోశాధికారిగా పెన్మెత్స వెంకట జగన్నాథరాజును ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం

ప్రభుత్వ పాఠశాలలకు సన్నబియ్యం పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు



మొగల్తూరు: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న విప్ నాయకర్

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. స్థానిక పెనుమత్స రంగరాజ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 62 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 10 జెడ్‌పి ఉన్నత పాఠశాలకు 8800 కేజీల బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యార్థి మిత్ర పథకంలో 4516 కిట్లను పాఠశాలలకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమాలలో ఎంఇఒలు పుష్పరాజ్యం, యు.సామ్యూల్ జాన్, తహశీల్దార్ కె.రాజకిషోర్, ఇఒపిఆర్‌డి మేడిది నవీన్ కిరణ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తణుకు : మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం అందించి ప్రతిరోజూ ఒక ప్రత్యేకమైన మెనూ ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు ఉండాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు సందర్భంగా స్థానిక 25వ వార్డు, యాగర్లపల్లి స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ సన్న బియ్యం బ్యాగులను విద్యాశాఖధికారి, స్కూల్ హెడ్‌మాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బలమైన ఆరోగ్యాన్ని అందించాలని ధృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం అందజేశారన్నారు. బిల్డింగ్ వర్కర్స్, ఇతర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంఇఒ పిఎంకె జ్యోతి పాల్గొన్నారు.

కాళ్ల:సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమని కాళ్ల జెడ్‌పిటిసి పి.సోమేశ్వరరావు అన్నారు. కోపల్లెలో ఎస్ఎండిఆర్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సన్న బియాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, మాజీ ఎంపిపి ఆరేటి వెంకట రత్నప్రసాద్ పాల్గొన్నారు.

వీరవాసరం : విద్యార్థులు తినేందుకు అనువైన సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తోందని ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ చంద్రశేఖర్ అన్నారు. పాఠశాలల పున:ప్రారంభమైన సందర్భంగా గురువారం వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ పాఠశాలలో సన్న బియ్యంతో వండుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వండిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఇఒ ఎం.శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్, స్కూల్ కమిటీ ఛైర్మన్ నూకల కనకదుర్గ, తమ్మినీడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాఠశాలలు పున్నప్రారంభం సందర్భంగా నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యంతో భోజనం పథకాన్ని కూటమి నేతలు గురువారం సందర్శించారు. స్థానిక బిఆర్ ఎంవి మున్సిపల్ హైస్కూల్లో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, పెచ్చెట్టి బాబు, జివిలతో కూటమి నేతలు సన్న రకం బియ్యం బస్తాలను పరిశీలించారు. కొత్త సన్న బియ్యంతో వండిన మధ్యాహ్న భోజనాన్ని కూటమి నేతలు విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. గతంలో కన్నా భోజనం చాలా బాగుందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా రామ్మోహన్, బాబు మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నేతలు బోనం చిన్నబాబు, శిడగం సురేంద్ర విన్నకోట గోపి, బిజెపి నేతలు పాల్గొన్నారు.

హాస్టళ్లలో దోమల నివారణపై అవగాహన

నరసాపురం:పట్టణంలోని ఎస్‌సి బాలికల వసతి గృహంతోపాటు రాయపేట, చలవపేట, శ్రీహరిపేటలోని వసతిగృహాల్లో గురువారం దోమల నివారణపై స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. నరసాపురం మలేరియా సబ్ యూనిట్ ఇన్‌ఛార్జి అధికారి బాలచంద్రుడు దోమల నివారణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి రోజూ దోమల నివారణకు ఎంఎన్ ఆయిల్ పిచికారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ సత్తిరాజు, ఎన్‌టిఆర్ కాలనీ ఎస్‌సి హాస్టల్ వార్డెన్ కనకదుర్గా భవానీ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ఆచంట:ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతోపాటు, మౌలిక సదుపాయాలు ఉన్నాయని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సర్పంచి నేలపూడి బేబీ అన్నారు. వల్లూరు ఎంపీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యం పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.రామకృష్ణ, వైస్ ఎం.తాళం శ్రీనివాస్, ఎంపిటిసి ఆరిమిల్లి సుబ్బారావు, ఉపసర్పంచి గెద్దాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ పిలుస్తోంది'కి కూటమి శ్రీకారం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

చిన్ననాటి నుంచే మానవీయ విలువలతో కూడిన విద్యా బోధన అంగన్‌వాడీల్లో అందిస్తున్నారని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు అన్నారు. గురువారం భీమవరం 39వ వార్డు దుర్గాపురంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభాస్యం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ప్రారంభించి మాట్లాడారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే లక్ష్యంతో మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, లక్ష్మీకాంతం, సరళ, హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ పాల్గొన్నారు.

పెనుమంట్ర:ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం జరిగాయి. మార్టేరు తోకపేట గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన పిపి 1, పిపి 2 బుక్స్, అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేసిన ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ, సూపర్‌వైజర్ ఎస్.వెంకటలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

ఆచంట: మౌలిక సదుపాయాలతో అంగన్వాడీ కేంద్రాలు రూపుదిద్దుకున్నాయని, చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి కోట సరోజిని అన్నారు. గురువారం ఆచంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు సర్పంచి సరోజినీ అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి జి.నరసింహారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామలాంబ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: అంగన్వాడీ పిలుస్తోందిలో భాగంగా స్థానిక 17వ వార్డులో విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్, ఉలవల బాబ్జి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. మున్సిపల్ కమిషనర్, ఏసుబాబు, ఎంఇఒ-2 జ్యోతి, ఎంఇఒ హనుమ, నేతలు పాల్గొన్నారు.

గణపవరం: మండలంలో ఐసిడిఎస్ ఎ.గోపవరం సెక్టార్ పరిధిలోని కేశవరం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ ఎ.చంద్రావతి పిల్లలకు అక్షారాభ్యాసం చేయించి మాట్లాడారు. కేంద్రంలోని పిల్లలను అంగన్వాడీ కార్యకర్తలు ఆప్యాయంగా చూడాలన్నారు

పాలకొల్లు రూరల్: పూలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎంఎన్ పద్మావతి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి గ్రామ అధ్యక్షులు వివి.శ్రీహరిరాజు, గుణపాటి రామకృష్ణ హాజరయ్యారు. కాపవరం సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో
25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం చెబుతుంటే ఆయా యాజమాన్యాలు సీట్లు ఇవ్వడానికి ఆంక్షలు విధిస్తున్నారని, పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి డిమాండ్ చేశారు. గురువారం డివైఇఒ సిసి ధర్మేంద్రకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి మాట్లాడుతూ ఉచిత సీట్లు వచ్చినవారు ఆయా విద్యాసంస్థల వద్దకు వెళుతుంటే అనేక ఆంక్షలు విధిస్తున్నారని, కొన్ని ప్రయివేటు విద్యాసంస్థలు తల్లికి వందనం ద్వారా వచ్చిన డబ్బులు తమకే ఇవ్వాలని అగ్రిమెంట్లు రాయమంటున్నారని తెలిపారు. ఆయా విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో వామపక్ష, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎ నాయకులు యశ్వంత్, బి.అనీల్, ఎస్.రాజు, ఎం.భార్గవ్, సాయి పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గణపవరం

మలేరియా, డెంగీ తదితర వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని గణపవరం పిహెచ్‌సి డాక్టర్ పి.కిరణ్మయి, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.లక్ష్మణరావు అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఇందిరమ్మ కోలనీలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్మయి, లక్ష్మణరావు మాట్లాడుతూ దోమలు వల్ల మలేరియా, డెంగా రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. డాక్టర్ ఓంకార్ నాథ్ మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్‌బాబు పిహెచ్ఎన్ సిహెచ్ సత్యవతి, ఎంపిహెచ్ఎస్ ఎం.బాలమురళీ కృష్ణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి జారి పడి..

ప్రజాశక్తి - నరసాపురం

లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన అల్లు సర్వేశ్వరరావు (54) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ నెల 9న అల్లు సర్వేశ్వరరావు, మరో ఇద్దరు తన ఇంటి సమీపంలో మామిడికాయలు కోస్తుండగా చెట్టు కొమ్మ విరిగి కిందకు పడిపోయాడు. దీంతో అతని కుడిపక్క ఎముకలు, ఎడమ కాలు విరిగి గాయాల పాలయ్యాడు. వెంటనే భీమవరంలోని ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి సర్వేశ్వరరావు మృతి చెందారు. దీనిపై ఆయన కుమారుడు రాహుల్‌సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట సురేష్ చెప్పారు. డిసిఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) సర్వేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి, జనసేన జెండా కప్పి నివాళులర్పించారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఆచంట:ఇటీవల కదరవల్లిలో రావి నాగేశ్వరరావుకు చెందిన తాటాకిల్లు అగ్నికి ఆహుతైంది. నిరాశ్రయులైన ఆ కుటుంబానికి మాల మహానాడు ఆచంట మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రావి చిన్న వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాల మహానాడు మండల అధ్యక్షులు రావి నాగరాజు 25 కేజీల బియ్యం, కొంత నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి సరెళ్ల నాగరాజు, గ్రామ అధ్యక్షులు పంతగాని ప్రసాద్ పాల్గొన్నారు.

5న లోక్ అదాలత్

పాలకొల్లు :జులై 5న పాలకొల్లు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) షేక్ జియావుద్దీన్ చెప్పారు. ఈ అదాలత్‌లో కక్షిదారులు సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవచ్చుని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల డబ్బు, సమయం ఆదా అవుతుందని తెలిపారు

పాలకొల్లు పురపాలక సంఘం

ఆర్.ఓ.సి. నెం. 550/2025/ఇ1 ది.12-06-2025

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలోని (1) 24 & 25 వ వార్డు నందు చిన్న ఆంజనేయస్వామి గుడి ఏరియాలో మరియు 27వ వార్డు నందు యల్.ఆర్.పేట ఏరియాలో గల పాత పైపు లైను Replacement of Existing డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ Replacement చేయు నిమిత్తం (2) 20 వ వార్డులోని శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం నందు ఓపెన్ pont కు టైల్స్ ను ఏర్పాటు చేయు నిమిత్తం (2 పనులకు) గాను అంచనాలు విలువ సుమారు రూ. 54,99,727/- లతో ఇ-ప్రోక్యూర్ మెంటు ద్వారా షార్టు టెండర్లు కోరడమైనది. టెండరు షేడ్యూలు ఇ-ప్రోక్యూర్ మెంటు మార్కెట్ నందు **ది. 13-06-2025వ తేది సాయంత్రం గం. 4-00 ని.ల** నుండి లభించును. మిగిలిన వివరములు ఇ-ప్రోక్యూర్ మెంటు మార్కెటు www.tender.apeprocurement.gov.in లేదా కమిషనరు, పాలకొల్లు పురపాలక సంఘము, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా వారిని సంప్రదించగలరు.

కమీషనరు,
పాలకొల్లు పురపాలక సంఘం

BEFORE THE HONOURABLE JUDGE : PRINCIPAL FAMILY COURT, VIJAYAWADA
F.C.O.P.No.454/2024
MAINTENANCE CASE

Between:
Pamidi Jyotsna @ Nambari Jyotsna ...Petitioner
And
Pamidi Hema Naga Ravi Kumar ...Respondent
To.
The respondent:
Pamidi Hema Naga Ravi Kumar, S/o.Srinivasa Rao, 31 Yrs, Software employee, R/o.D.No.1-85, Putlacheruvu, Mandavalli Mandal, Eluru Disrict- 521326.

పై నెంబరు పిటిషన్‌లోని రెస్పాండెంట్‌కు శ్రీకోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం వుత్తర్వులు జారీ చేసియున్నారు. కావున సదరు రెస్పాండెంట్ ది.**19-06-2025**వ తేది ఉదయం గం.10.30 ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

By Order of the Court
M.Samba Siva Rao, M.V.I.Gopi Ratnam, M.Koti Nagaiah, P.Sai Sree, Advocates
Vijayawada
Dt.11-06-2025 Cell: 9948092920

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 89/2020, I.A.No. 90/2020
I.A.No. 1242/2015, I.A.No. 1243/2020
I.P.No. 29/2013

Between:
పిటీషనర్స్ (3,4 రెస్పాండెంట్లు):
శ్రీమతి దాసరి మణి మరియొకరు
Vs
రెస్పాండెంట్లు (పిటీషనరు, 1,2,5 రెస్పాండెంట్లు):
చిటికల సత్యనారాయణ వగైరా
To, రెస్పాండెంట్లు 2,3/ రెస్పాండెంట్లు 1,2:
2) లోకవరపు రాజు, S/o. యర్రయ్య, వ్యాపారం, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా, JRG JCJC limits.
3) శ్రీమతి లోకవరపు విజయలక్ష్మి, @ విజయ W/o. రాజు, House Wife, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా, JRG JCJC limits.

పై నెంబరు మెయిన్ పిటీషన్‌లో పిటీషనర్స్ దాఖలు చేసిన I.A.1242/2015, I.A.1243/2015 పిటీషన్లలో శ్రీ కోర్టు వారు దివి 20-01-2015న పాస్ చేసిన డిపాల్ట్ ఆర్డరును రద్దు చేయమని పిటీషనర్స్ దాఖలు చేసిన I.A.89/2020, I.A. 90/2020 లలో కోర్టు ద్వారాను రిజిస్టరు పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన వేయడమైనది. యీ నెంబరులో రెస్పాండెంట్లు 2,3/రెస్పాండెంట్లు 1,2 అయిన మీరు **ది. 30-06-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 30-06-2025

కె.వి.వి. హరి మోహన్ బి.ఎస్సీ.,బి.యల్
కొవ్వూరు అడ్వకేటు, కొవ్వూరు,
తేది. 04-06-2025 తూ॥గో॥జిల్లా
సెల్ నెం. 91600 61613

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.58/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
KAVUR SRINIVAS & Others **...Opponents**
Notice to Opponents 2 & 3
Kavur Krishna Naga Lakshmi, D/o. Pala Visweswara rao, R/o. D.No. 3-53, Opp. Police Station, Veera vasaram Village And Mandal, West Godavari District. **(Opponent No.2)**
Sale Srinivas, S/o. Surya Narayana, W/as Govt. Servent, R/o. D.No. 1-47, Chinthala Lanka, Tirupalipura, Atthili, West Godavari District. **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.57/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
AJAY KUMAR SHROOF & Others **...Opponents**
Notice to Opponents 1 & 2
Ajay Kumar Shroof, S/o. Bhujangarao, Propritor Business, R/o. D.No. 25-1-15, Papa Saheb Road, R.R.Peta, Eluru, Eluru District. **(Opponent No.1)**
Meka Lakshmi Sunitha, W/o. M. Nageswara Rao, R/o. D.No. 4-85/1, Dwaraka Nagar, B.D.Colony, Thangellamudi, Eluru, Eluru District **(Opponent No.2)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.06/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
BADE SURESH & Others **...Opponents**
Notice to Opponents 4
Botcha Kumar, S/o. Krishna, W/as School Assistent, R/o. D.No. 20E-12-40, Vangaya Gudem, Near Meesala Appanna Temple, Kotha peta, Eluru, Eluru District **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.61/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
PARASA KISHORE BABU & Others **...Opponents**
Notice to Opponents 2
Mandadi Durga Bhavani, W/o. P. Kishore Babu, W/as Govt. Servent, R/o. D.No. 15-69, Near Tiruvuru Bus Stand, Patha Peta, Nuzvid, Eluru District **(Opponent No.2)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.60/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
GUMMADI VENKATA SUBBARAO & Others **...Opponents**
Notice to Opponents 1 to 4
Gummadi Venkata Subbarao, S/o. Narayana, R/o. D.No. 24C-5-8, R M S Colony, Eluru, Eluru District **(Opponent No.1)**
Gummadi Srinivas, S/o. G.V. Subbarao, R/o. D.No. 24C-5-8, R M S Colony, Eluru, Eluru District **(Opponent No.2)**
Gummadi Syama Sundari Sujatha, W/o. G. Srinivas, R/o. D.No. 24C-5-8, R M S Colony, Eluru, Eluru District **(Opponent No.3)**
Gummadi Rama Devi, W/o. G.V. Subbarao, R/o. D.No. 24C-5-8, R M S Colony, Eluru, Eluru District **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.26/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
NELATURI ANIL & Others **...Opponents**
Notice to Opponents 2 & 3
Lingam Naveen Babu, S/o. Vijaya Raju, W/as Police Constable, R/o. D.No. 2-12, Opp Galigopuram, Sanivarapu Peta, Eluru, Eluru District **(Opponent No.2)**
Dhanduprolu Varma, S/o. Krishnam Raju, W/as Police Constable, R/o. Venkat Block, SF, M V R Apartment, Chintala Katta, Vijayawada Urben, Krishna District **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.04/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
GARBHAPU RAMU & Others **...Opponents**
Notice to Opponents 4
Polimetla Kiran Kumar, S/o. P. Moshe Babu Rao, W/as Govt Servent, R/o. D.No. 4-155/3, Hanuman Junction, Bapulapadu Mandal, Krishna District - 521110 **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.59/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD., Represented by its Foreman, NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
MEDEPALLI ANIL & Others **...Opponents**
Notice to Opponents 4
Medepalli Kanthamma, D/o. M. Yesuratnam, W/as School Teacher, R/o. D.No. 1-39, Seridintakuru, Gudiwada Mandal, Krishna District **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru